సాక్షి ప్రకాశం

బుధవారం । 13 । డిసెంబర్ । 2023



షెడ్యూల్డ్ కులాలకు మెరుగైన జీవనోపాధి

షెడ్యూల్ కులాలకు మెరుగైన జీవనోపాధి కల్పిస్తామని మంత్రి సురేష్ అన్నారు. - IIలో..



జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక

జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు కనిగిరికి చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు. - IIలో..

గరిష్టం/కనిష్టం
30.7/22.2

వాతావరణం

ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. చల్లని గాలులు వీస్తాయి. పొగమంచు కురుస్తుంది.

న్యూస్‌రీల్

ఎంపీని సత్కరించిన మంత్రి సురేష్



ఎంపీ మాగుంటను సత్కరిస్తున్న మంత్రి ఆదిమూలపు సురేష్

ఒంగోలు: రాష్ట్ర పురపాలక శాఖామంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ మంగళవారం ఒంగోలులో ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డిని ఆయన కార్యాలయంలో కలుసుకున్నారు. తాజాగా కొండపి వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జిగా నియమించడంతో ఆయన ఎంపీ కార్యాలయానికి చేరుకుని మాగుంటను కలిసి ఆయనకు ఆత్మీయ సత్కారం చేశారు. కార్యక్రమంలో పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి

● ఏకేయూ వీసీ మారెడ్డి అంజిరెడ్డి



మాట్లాడుతున్న వీసీ ప్రొఫెసర్ మారెడ్డి అంజిరెడ్డి

ఒంగోలు: ఉన్నతాశయాల సాధన కోసం విద్యార్థులు క్రమశిక్షణగా మెలగాలని ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ మారెడ్డి అంజిరెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించిన విద్యార్థుల పరిచయ కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నిర్మలామణి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వీసీ మారెడ్డి అంజిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు వర్చువల్ క్యాంపస్‌గా ఏకేయూను రూపొందించుకుని నూతన కోర్సుల ద్వారా విద్యాదీవెన, వసతి దీవెన వంటి సౌకర్యాలు అందుకోవాలన్నారు. ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం ద్వారా పలు రకాలైన నూతన కోర్సులు ఏర్పాటు చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. రిజిస్ట్రార్ బి.హరిబాబు మాట్లాడుతూ వికసిత్ భారత్ ద్వారా విద్యార్థులు ఏయే అంశాలు తెలుసుకోవాలో సవివరంగా తెలియజేశారు. యూనివర్శిటీ కాలేజీ ప్రిన్సిపాల్ జి.రాజమోహన్ మాట్లాడుతూ కాలేజీలో ఉన్న కోర్సుల వివరాలు, వాటికి ప్రాధాన్యత, ప్రాంగణ వివరాలు, యాంటీ ర్యాగింగ్ తదితరాల గురించి వివరించారు. ఉమెన్ సెల్ నోడల్ అధికారి డాక్టర్ భారతీదేవి మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా కమ్యూనిటీ లింకప్ చేయడం ద్వారా విద్యార్థులు సాంఘికాభివృద్ధి, సంబంధిత విషయాల్లో విద్యార్థులు పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో డీఓఏ డాక్టర్ సోమశేఖర, ఏసీఈ డాక్టర్ బి.పద్మజ, సహాయక ఆచార్యులు ఆర్.శ్రీనివాసరావు, డాక్టర్ డి.హాసన్, డాక్టర్ అమృతవల్లి, డాక్టర్ వెంకట్రావు తదితరులతోబాటు డాక్టర్ ఎం.ప్రసన్న కుమార్, ఎస్.ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

వైద్యారోగ్య శాఖ ఫేస్‌బుక్ హ్యాక్

ఒంగోలు టౌన్: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయానికి చెందిన ఫేస్‌బుక్‌ను గుర్తుతెలియని వ్యక్తులు హ్యాక్ చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.ఎస్ రాజ్యలక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫేస్‌బుక్‌లో అశ్లీల చిత్రాలు పెడుతున్నారని, లింక్ ఓపెన్ చేస్తే రూ.5 వేలు ఇస్తామని మెసేజ్‌లు పెడుతున్నారని తెలిపారు. హ్యాక్ చేసిన అగంతకులు డబ్బులు డిమాండ్ చేసే అవకాశం ఉన్నందున పొరపాటున కూడా ఈ లింకును ఓపెన్ చేయవద్దని కోరారు. లింక్ ఓపెన్ చేసిన వ్యక్తులకు డబ్బులు అడిగితే వెంటనే సమీపంలోని పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

విద్యార్థుల పేర్లలో సవరణకు అవకాశం

ఒంగోలు: 2024 మార్చిలో జరిగే పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల పేర్లలో, ఇతరత్రా వివరాల సవరణకు ఈనెల 16 నుంచి 20వ తేదీ వరకు అవకాశం కల్పించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి వీఎస్ సుబ్బారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బోర్డుకు సమర్పించిన విద్యార్థుల దరఖాస్తుల వివరాలు ఏవైనా తప్పు నమోదై ఉంటే వాటిని సరిచేసుకోవాలన్నారు. విద్యార్థి పేరు, తల్లిదండ్రుల పేర్లు, పుట్టిన తేదీ, మాధ్యమం, ఫొటో, సంతకం, మొదటి, రెండో భాషా సబ్జక్టు నమోదు వివరాలను సరిచూసుకోవాలన్నారు.

సాగు భూములకు జలకళ



మార్కాపురం ప్రాంతంలో జలకళ పథకం కింద బోరు వేస్తున్న దృశ్యం (ఫైల్)

సాగునీటి సదుపాయం లేని..వర్షాధారంగా పంటలు సాగుచేసుకునే రైతులకు బోర్లే ఆధారం. లక్షల రూపాయలు ఖర్చుపెట్టి పొలాల్లో బోర్లు వేయించుకునే స్థోమత లేని చిన్న, సన్నకారు రైతులకు 'వైఎస్సార్ జలకళ' పథకంతో ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ఉచితంగా బోర్లు వేయడంతో పాటు పంపుసెట్లు, మోటార్లను కూడా ఉచితంగా అందిస్తోంది. వాన కురిస్తేనే పంటకు నీరు అనుకునే స్థితి నుంచి వ్యవసాయ బోర్లతో నిరంతరం జలకళ సంతరించుకునేలా చేసి రైతుల మోముల్లో ఆనందం నింపుతోంది.

క్లస్టరు	మంజూరు చేసిన బోర్లు	కేటాయించిన నిధులు (రూ.లక్షల్లో)
మార్కాపురం	577	244.94
బేస్తవారిపేట	415	186.94
దర్శి	301	98.95
కనిగిరి	213	80.25
ఒంగోలు	252	98.20

- పంట పొలాల్లో వైఎస్సార్ జలకళ పథకం కింద వ్యవసాయ బోర్లు
- జిల్లాలో 1758 బోర్ల ఏర్పాట్లు
- రూ.7.9 కోట్ల ఖర్చు
- వర్షాధార ప్రాంత రైతులకు వరం

మార్కాపురం: వర్షాధార ప్రాంతాల్లో పంటలు సాగుచేసుకునే రైతులకు ప్రోత్సాహం ఇచ్చేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన వైఎస్సార్ జలకళ పథకం రైతులకు ఎంతగానో ఉపయోగపడుతోంది. ఈ పథకం ద్వారా సన్న, చిన్నకారు రైతులకు ఉపయోగపడేలా ప్రభుత్వం సహకారం అందిస్తోంది. ఉచితంగా బోర్లు ఏర్పాటు చేయడంతోపాటు విద్యుత్ సరఫరా చేస్తుండటంతో పలువురు రైతులు బోర్ల కింద పంటలను సాగు చేసుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా డ్వామా పరిధిలో అన్నీ మండలాలను కలుపుతూ మొత్తం 5 క్లస్టర్లను ఏర్పాటు చేశారు. జలకళ కింద బోర్లు కావాల్సిన రైతులు దరఖాస్తు చేసుకుంటే వాటిని పరిశీలించి బోర్లు మంజూరు చేస్తారు. బేస్తవారిపేట, దర్శి, కనిగిరి, మార్కాపురం, ఒంగోలు క్లస్టర్లున్నాయి. ఈ ఏడాది ఇప్పటి వరకూ 5 క్లస్టర్ల పరిధిలో మొత్తం 1758 బోర్లకు పరిపాలనా పరమైన అనుమతులు ఇస్తూ బోర్లు వేశారు. ఇందుకోసం రూ.7.9 కోట్లు ఖర్చు చేశారు.

పథకం అమలు ఇలా ...

రైతులు జలకళ కింద బోరు కావాలని దరఖాస్తు చేసుకుంటే జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) సిబ్బంది పరిశీలిస్తారు. ఇందులో భాగంగా భూమి రకం, పంట సాగు, బోర్ల లోతు, నీటి లభ్యత తదితర అంశాలను పరిశీలించి బోరు మంజూరుకు అనుమతిస్తారు. నీరు అందుబాటులో ఉంటుందని నిర్ధారణ అయిన తరువాత ఉచితంగా బోరు వేయడంతోపాటు పంపుసెట్లు, మోటార్లను కూడా ఉచితంగానే ప్రభుత్వం అందిస్తుంది. ఒక రైతుకు ఒకే చోట 2.5 నుంచి 5 ఎకరాల్లోపు పొలం ఉంటే పథకానికి అర్హుడిగా ప్రభుత్వం గుర్తిస్తుంది. అంత పొలం లేకుంటే రైతులు గ్రూపులుగా ఏర్పడి దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి విచారణ చేసి మంజూరు చేస్తారు. ఒక బోరు ఏర్పాటుకు ప్రభుత్వం సుమారు రూ.2.5 లక్షలు కేటాయిస్తుంది.



మేకలవారిపల్లిలో జలకళ పథకంలో బోరుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కేపీ (ఫైల్)

పశ్చిమ ప్రకాశానికి వరం:

ప్రధానంగా వర్షాధారంగా పంటలు సాగుచేసే పశ్చిమ ప్రకాశానికి వైఎస్సార్ జలకళ వరంగా మారుతోంది. మార్కాపురం డివిజన్‌లోని మార్కాపురం, వైపాలెం, గిద్దలూరు నియోజకవర్గాలను కలిపి డ్వామా అధికారులు రెండు క్లస్టర్లుగా విభజించారు. మార్కాపురం, బేస్తవారిపేట క్లస్టర్లుగా ఏర్పాటు చేశారు. వైఎస్సార్ జలకళ కింద రెండు క్లస్టర్లలో 992 బోర్లను మంజూరు చేసి రూ.4.31 కోట్లు ఖర్చు చేశారు. మార్కాపురం, తర్లుపాడు, త్రిపురాంతకం, పెద్దారవీడు, దోర్నాల, యర్రగొండపాలెం, బేస్తవారిపేట తదితర ప్రాంతాల్లో వైఎస్సార్ జలకళ కింద బోర్లు మంజూరు చేశారు. దీనితో రైతులు పంటలు సాగు చేస్తున్నారు.

రైతులు ఉపయోగించుకోవాలి



వైఎస్సార్ జలకళ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా బోర్లు, మోటార్లు, విద్యుత్ కనెక్షన్లను ఏర్పాటు చేస్తోంది. రైతులు సద్వినియోగం చేసుకోవాలి. దరఖాస్తు చేసుకున్న రైతుల అప్లికేషన్లు సమగ్రంగా విచారణ చేసి మంజూరు చేస్తాం.

– సీనారెడ్డి, డ్వామా పీడీ

వరి, మిర్చి వేశాను



వైఎస్సార్ జలకళలో ప్రభుత్వం వారు బోరువేశారు. నాకున్న నాలుగెకరాల పొలంలో ఈ ఏడాది వరి, మిర్చి వేశాను. బాగానే ఉన్నాయి. బోరు వేయడం వలన సకాలంలో పంటలకు నీరు అందించుకుంటున్నాను. ఈ పథకం పేద సన్నకారు రైతులకు చాలా ఉపయోగకరం. ముఖ్యమంత్రికి ధన్యవాదాలు.

– మందా వెంకటేశ్వరరెడ్డి, మేకలవారిపల్లి, తర్లుపాడు మండలం

జలకళతో నీటి సరఫరా



వైఎస్సార్ జలకళ ద్వారా బోరు మంజూరైంది. వరి సాగు చేపట్టాను. చాలా సంతోషంగా ఉంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన పథకం ఎంతగానో ఉపయోగపడుతోంది.

– గురునాథం, ఎండూరివారిపాలెం

వైఎస్సార్ సీపీ రాష్ట్ర అనుబంధ కమిటీల్లో జిల్లావాసులు

ఒంగోలు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళ, యువజన విభాగం రాష్ట్ర కమిటీలో పలువురు జిల్లా వాసులకు చోటు కల్పిస్తూ వైఎస్సార్ సీపీ కేంద్ర కార్యాలయం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ నియామక ప్రక్రియ చేపట్టినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

రాష్ట్ర మహిళా విభాగం: జోనల్ ఇన్‌చార్జిగా బడుగు ఇందిర, ప్రధాన కార్యదర్శిగా ధారా పద్మజ, కార్యదర్శులుగా తమ్మినేని సుజాతారెడ్డి, బైరెడ్డి అరుణ, సంయుక్త కార్యదర్శులుగా తక్కెళ్లపల్లి విజయలక్ష్మి, నక్కల లీలాకుమారి

రాష్ట్ర యువజన విభాగం: జోనల్ ఇన్‌చార్జి (జోన్-5)గా మారెడ్డి వెంకటాద్రిరెడ్డి, కార్యదర్శులుగా పి.మణికంఠేశ్వరరెడ్డి, శీలం రామకోటిబాబు (రాము), సంయుక్త కార్యదర్శిగా చేరెడ్డి శ్రీకాంత్ రెడ్డిలను నియమించారు.

ఓటుకు ఆధార్ అనుసంధానం చేసుకోవాలి

● ఆర్డీవో విశ్వేశ్వరరావు



రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తున్న ఆర్డీవో విశ్వేశ్వరరావు

ఒంగోలు అర్బన్: ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటుకు ఆధార్ అనుసంధానం చేసుకోవాలని అందుకు రాజకీయ పార్టీలు కృషి చేయాలని ఒంగోలు ఆర్డీవో విశ్వేశ్వరరావు అన్నారు. మంగళవారం ఆర్డీవో కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. దీనిలో ఆర్డీవో మాట్లాడుతూ ఆధార్ లేని వారు ఏదైనా గుర్తింపు కార్డు అందజేయాలన్నారు. జనవరి 5వ తేదీ తుది ఓటరు జాబితా విడుదల చేస్తారన్నారు. నియోజకవర్గంలో 25 పోలింగ్ కేంద్రాల్లో అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. దీనిలో బీఎల్ఓలు, వైఎస్ఆర్ సీపీ ప్రతినిధి దామరాజు క్రాంతికుమార్, ఇతర పార్టీల ప్రతినిధులు స్వరూప్, రాజశేఖర్, సత్యం, రమేష్, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం వైఎస్ఆర్ సీపీ నాయకుడు దామరాజు క్రాంతికుమార్ ఆర్డీవోను కలిసి నియోజకవర్గంలో వేల సంఖ్యలో ఓటర్లకు ఇతర ప్రాంతాల్లో కూడా ఓటు కలిగి ఉన్నారని, గుర్తించి ఒకే ప్రాంతంలో ఓటు ఉంచి మిగిలినవి తొలగించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.

17 నుంచి టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు పరీక్షలు

ఒంగోలు: టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు థియరీ రెగ్యులర్, ఫెయిలైన విద్యార్థులకు ఈనెల 17 నుంచి పరీక్షలు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి వీఎస్ సుబ్బారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖపట్నం, కాకినాడ, గుంటూరు, వైఎస్సార్ కడప, అనంతపురంలోని కేంద్రాల్లో ఉదయం 11 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.బీఎస్ఈ.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్ నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఏదైనా గుర్తిపు కార్డును తప్పనిసరిగా వెంట తీసుకెళ్లాలని స్పష్టం చేశారు.

ఉచితంగా కంటి అపరేషన్



కంటి చూపు సక్రమంగా కనిపించకపోవడంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నాను. మార్కాపురంలో ప్రైవేట్ కంటి ఆస్పత్రిలో చూపించాను. అక్కడ కంటి పరీక్షలు చేసిన తర్వాత ఆపరేషన్‌కు దాదాపు రూ.25 వేలు ఖర్చవుతుందని డాక్టర్ చెప్పారు. గ్రామంలో నేను రోజు వారిగా కూలి పని చేసుకొని జీవనం సాగించేవాడిని. పనికి పోయిన డబ్బులు ఇంటి ఖర్చులకు సరిపోతున్నాయి. మా గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నారని, డాక్టర్లు వైద్య పరీక్షలు చేస్తారని ఇంటికి వచ్చి వలంటీర్ వెన్నం రేఖ చెప్పారు. మా గ్రామానికి నిపుణులైన డాక్టర్లు వచ్చి కంటి పరీక్ష చేసిన అనంతరం ఆపరేషన్ చేయాలని మార్కాపురం ఎల్‌వీ ప్రసాద్ వైద్యశాలకు రిఫర్ చేశారు. వెంటనే ఎల్‌వి ప్రసాద్ కంటి వైద్యశాలలో డాక్టర్లు ఉచితంగా కంటికి ఆపరేషన్ చేసిన అనంతరం మందులు, కంటి అద్దాలు ఇచ్చారు. ఇప్పుడు కంటి చూపు బాగా కనపడటంతో కూలి పనికి వెళ్తున్నాను. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పెట్టడంతో నాకు రూ.25 వేలు మిగిలాయి. మాలాంటి నిరుపేదలకు నిజంగా ఓ వరం. సీఎం జగన్‌మోహన్ రెడ్డి మేలు ఎప్పటికీ మరవలేను.

– సొంటి తిరుమలమ్మ, తోకపల్లి గ్రామం, పెద్దారవీడు మండలం

రైతు భరోసాతో వ్యవసాయం తేలికైంది



వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఏటా రైతు భరోసా డబ్బులు ఇవ్వటం వలన పెట్టుబడులకు ఇబ్బంది లేకుండాపోయింది. సకాలంలో వర్షాలు కురుస్తున్నాయి. పంటలకు ప్రభుత్వం అందిస్తున్న భరోసాతో కష్టకాలంలో అప్పులపాలు కాకుండా కాపాడుతోంది. పంటలకు గిట్టుబాటు అందిస్తున్నారు. విత్తనాలు, ఎరువులు ప్రభుత్వమే రైతుభరోసా కేంద్రాల ద్వారా అందిస్తోంది. ఏ ప్రభుత్వమూ రైతులను ఆదుకోలేదు. జగన్‌మోహనరెడ్డి ప్రభుత్వం వచ్చాక రైతులకు ఎంతోమేలు జరుగుతుంది. ఇలాంటి ముఖ్యమంత్రి మాకు ఎల్లప్పుడూ ఉంటే మేము క్షేమంగా ఉంటాం.

– ఏరేసి తిరుపతిరెడ్డి, గంగ దొనకొండ

జగనన్న చేదోడుతో వ్యాపారం అభివృద్ధి చెందింది



గ్రామంలో చిన్న కటింగ్ సెలూన్ పెట్టుకుని కుటుంబాన్ని పోషించుకుంటున్నాను. నాకు ఏ ప్రభుత్వమూ ఏ సహాయం చేయలేదు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాక జగనన్న చేదోడు కింద ఏటా ఆర్థిక సహకారం అందిస్తోంది. దాంతో నా షాపును అభివృద్ధి చేసుకుని వ్యాపారాన్ని పెంచుకున్నాను. నా కుటుంబాన్ని సంతోషంగా పోషించుకుంటున్నాను. ఇలాంటి ముఖ్యమంత్రి పదికాలాల పాటు మాకు ఉండాలి.

– యాచవరపు వెంకటసుబ్బయ్య, గంగదొనకొండ



నాడు-నేడు తో కార్పొరేట్ స్థాయికి ప్రభుత్వ పాఠశాలలు



వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా సంస్కరణలతో ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ వచ్చింది. నాడు-నేడు పథకం ద్వారా రూ.13 లక్షలతో మండల పరిధిలోని వావిలేటిపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అభివృద్ధి పనులు చేపట్టారు. దీంతో ప్రభుత్వ బడి రూపు రేఖలు మారిపోయాయి. కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల తయారైంది. విద్యార్థులకు హ్యాండ్ వాష్, మరుగు దొడ్లు, గ్రీన్ చాక్ బోర్డు, విద్యార్థుల కోసం డెస్కులు, పాఠశాలలో తాగునీటి కోసం ఆర్‌ఓ ప్లాంట్, తరగతి గదుల అభివృద్ధి పనులు చేపట్టారు. పాఠశాలలో విద్యార్థులకు జగనన్న గోరు ముద్ద, రెండు జతల యూనిఫాం, బూట్లు, సాక్స్, పుస్తకాలు ఇచ్చారు. నేడు కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యా బోధన జరుగుతోంది. మండల పరిధిలోని వావిలేటిపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 1 నుంచి 5వ తరగతి వరకు విద్యార్థులు 41 మంది ఉన్నారు. ముఖ ఆధారిత యాప్ ఉండటంతో ఉపాధ్యాయులు ఉదయం గం.8.45 ని. లకే పాఠశాల తరగతి గదులకు వస్తున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందిస్తున్నాం.

– వట్టిగుంట బ్రహ్మయ్య, జరుగుమల్లి.

పోటెత్తిన అభిమానం

- వైభవంగా మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు
- ఉమ్మడి ప్రకాశం జిల్లా నుంచి వేలాదిగా తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, అభిమానులు

ఒంగోలు:

మాజీమంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి 60వ పుట్టినరోజు వేడుకలు స్థానిక ఆయన నివాసంలో మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఉదయం నుంచే ఆయన నివాసం వద్ద ప్రత్యేక సందడి నెలకొంది. బాలినేని గొప్పతనాన్ని, ఆయన ప్రజల పట్ల మెలిగే విధానాన్ని వివరిస్తూ రూపొందించిన పాటల ప్రదర్శనలు అలరించాయి. వేదపండితులు బాలినేని దంపతులను, వారి మనుమడు సిద్దాన్, కుమారుడు ప్రణీత్‌రెడ్డి, కోడలు కావ్యతోపాటు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యుడు శిద్దా సుధీర్‌కుమార్‌లను ప్రత్యేకంగా ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ 1991లో తన అన్న మాగుంట సుబ్బరామిరెడ్డి ఒంగోలులో పోటీచేసేందుకు వచ్చిన సమయంలో బాలినేనితో పరిచయం కలిగిందన్నారు. అప్పుడు వాసు ఎలా ఉన్నాడో నేడు 60 ఏళ్లు వచ్చినా అదే విధంగా ఉన్నాడంటూ చమత్కరించారు. వాసుతో తమ కుటుంబానికి మధ్య ఆప్యాయతానురాగాలు ఎల్లప్పుడూ ఉంటాయని, బాలినేని సహస్ర చంద్రదర్శన కార్యక్రమాన్ని కూడా ఘనంగా జరుపుకోవాలని, అప్పటికి భగవంతుడు తనకు ఆరోగ్యం ప్రసాదించి ఆ కార్యక్రమానికి తాను హాజరయ్యేలా చూడాలని కోరుకుంటున్నట్లు మాగుంట పేర్కొన్నారు.

రాష్ట్ర పురపాలక శాఖామంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ బాలినేని పుట్టినరోజు వేడుక సాధారణంగా ఒంగోలులో జరుపుకోరని, ఈ నేపథ్యంలో తాజాగా ఆయన తన నివాసంలో అభిమానుల కోరిక మేరకు పుట్టినరోజు పండుగ జరుపుకోవడం నిజంగా అభిమానులకు పెద్ద పండుగ రోజు అన్నారు. పోటెత్తిన జనసంద్రాన్ని చూస్తుంటేనే ఈ విషయం స్పష్టమవుతోందన్నారు. వేలాది మంది శుభాకాంక్షలు తెలిపేందుకు రావడానికి ఆయనకు ప్రజలతో ఉన్న అనుబంధమే కారణమన్నారు. వచ్చే ఎన్నికల్లో కూడా బాలినేనిని బంపర్ మెజార్టీతో ప్రజలు ఆశీర్వదించాలని పేర్కొంటూ బాలినేని దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. యువ నాయకుడు బాలినేని ప్రణీత్‌రెడ్డి మాట్లాడుతూ తన పట్ల తెలుగుదేశం నాయకులు చేసే అవాస్తవ ప్రచారాన్ని తట్టుకోలేక ఒక్కోమారు తన తండ్రి రియాక్ట్ అవుతున్నారని, కానీ వారు ఏదో ఒకరోజు వాస్తవం తెలుసుకుంటారని అందువల్ల వారి మాటలకు రియాక్ట్ కావొద్దని పేర్కొంటూ తండ్రికి శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రకాశం జిల్లా ప్రజలకు, ఒంగోలు ప్రజలకు నిత్యం రుణపడి ఉంటానన్నారు. 'నాకోసం మీరు...మీ కోసం నేను'గా జీవించడమే తనకు తెలుసన్నారు. తన తల్లి తన పుట్టినరోజునాడు మరణించడంతో 14 ఏళ్లుగా పుట్టిన రోజును గ్రాండ్‌గా జరుపుకోలేదన్నారు. కానీ 60వ పుట్టినరోజు కావడంతో నాయకులు, అభిమానుల కోరిక మేరకు ఈ దఫా జరుపుకునేందుకు అంగీకరించినట్లు చెప్పారు. ఒంగోలులో ప్రతి ఇంటి నుంచి, జిల్లా నుంచి కూడా పెద్ద ఎత్తున నాయకులు శుభాకాంక్షలు తెలిపేందుకు రావడం పట్ల వారికి ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. తాను తన కుమారుడికి ఏమీ మిగల్చలేకపోతున్నానన్న బాధ తనకు అప్పుడప్పుడూ కలుగుతుందని, అయినా తన కుమారుడ్ని భగవంతుడు చల్లగా చూస్తాడన్న నమ్మకంతో ముందుకు సాగుతున్నామన్నారు. తాను ఏం చేసినా ఎదురు చెప్పకుండా ప్రోత్సాహం అందించే మంచి కుటుంబం లభించడం తాను చేసుకున్న అదృష్టంగా భావిస్తానన్నారు. తాను ఎవరికీ అన్యాయం చేయలేదని, భవిష్యత్తులోను చేయబోమన్నారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, తనది హిట్ పెయిర్ కాంబినేషన్ అని, మరో మూడు నెలల్లో ఎన్నికలు వస్తున్నాయని, ఈ మూడు నెలలు కష్టపడి తమను ఆశీర్వదిస్తే 5 సంవత్సరాలపాటు తాము మీకు అండగా ఉంటామని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



బాలినేని శ్రీనివాసరెడ్డికి కేక్ తినిపిస్తున్న ఆయన సతీమణి శచీదేవి, పక్కన ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, మంత్రి ఆదిమూలపు సురేష్, కుమారుడు ప్రణీత్‌రెడ్డి, శిద్దా సుధీర్, గంగాడ సుజాత

ఈ సందర్భంగా తరలివచ్చిన వేలాదిమంది ప్రజానీకానికి భోజనాలు ఏర్పాటు చేశారు. బాలినేనికి శుభాకాంక్షలు తెలిపిన వారిలో జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, ఎమ్మెల్సీలు పోతుల సునీత, పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్, చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, మాజీ ఎమ్మెల్యేలు కదిరి బాబూరావు, బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యుడు శిద్దా సుధీర్‌కుమార్, శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణ చైతన్య, వేమూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు, నగర మేయర్ గంగాడ సుజాత, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు టి.మనోజ్‌కుమార్, కుప్పం ప్రసాద్, చింతలచెరువు సత్యన్నారాయణరెడ్డి, కొమ్మూరి కనకారావు మాదిగ, కేతా లలిత నాంచారమ్మ, పీడీసీసీ బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల అశోక్‌కుమార్ రెడ్డి, పీడీసీసీబీ మాజీ చైర్మన్ డాక్టర్ మాదాసు వెంకయ్య, ఆరోగ్యశ్రీ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ యాదాల అశోక్‌బాబు, జగనన్న ఫౌండేషన్ చైర్మన్ వారా వీర్రాజు, మద్దిపాడు ఏఎంసీ మాజీ చైర్మన్ ఇనగంటి పిచ్చిరెడ్డి, ఒంగోలు ఏఎంసీ చైర్మన్ కొఠారి రామచంద్రరావు, కేవీ రమణారెడ్డి, కేవీ ప్రసాద్, సరస్వతీ విద్యా సంస్థల అధినేత రమణారెడ్డి, వైఎస్సార్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కేశవరపు జాలిరెడ్డి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మట్టిగుంట మహేశ్వరరావు, రమణారెడ్డి, పొగాకు ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య చైర్మన్ వాకా బసివిరెడ్డి, ఆగ్రోస్ కార్పొరేషన్ డైరెక్టర్ పురిణి ప్రభావతి, సాంస్కృతిక విభాగం రీజినల్ కోఆర్డినేటర్ బొట్ల సుబ్బారావు, మహిళా విభాగం రీజినల్ కోఆర్డినేటర్ బడుగు ఇందిర, వైఎస్సార్ సీపీ నగర కన్వీనర్ కటారి శంకర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోలి తిరుపతిరావు, గంటా రామానాయుడు, జెడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు మారం వెంకట శేషయ్య, రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ ఎస్ఎం బాషా, హెచ్ఎస్‌సీ సంస్థల అధినేత తాటిపర్తి చంద్రశేఖర్, అద్దంకి నియోజకవర్గ పరిశీలకుడు మారం వెంకారెడ్డి, పులుగు అక్కిరెడ్డి, పటాపంజుల అశోక్‌కుమార్, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ ఆళ్ల రవీంద్రారెడ్డి, కొత్తపట్నం ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి, ఒంగోలు రెడ్‌క్రాస్ అధ్యక్షుడు మాంటిస్సోరి ప్రకాష్, సీనియర్ వైఎస్సార్ సీపీ నాయకులు వీఆర్‌సీ రెడ్డి, వాయల మోహన్‌రావు, బెల్లం సత్యన్నారాయణ, కుప్పా రంగసాయి, నగర పరిధిలోని కార్పొరేటర్లు, డివిజన్ల అధ్యక్షులు, వైఎస్సార్ సీపీ వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



బాలినేని దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి



బాలినేని దంపతులకు పుష్పగుచ్ఛం ఇస్తున్న మంత్రి ఆదిమూలపు సురేష్

క్లుప్తంగా

సీఎం వైఎస్‌ జగన్‌కు వరికూటి కృతజ్ఞతలు


వరికూటి అశోక్‌బాబు

టంగుటూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌ మోహన్‌రెడ్డికి వేమూరు నియోజకవర్గ వైఎస్సార్‌ సీపీ ఇన్‌చార్జిగా నియమితులైన వరికూటి అశోక్‌ బాబు మంగళవారం ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. తన నియామకానికి సహకారం అందించిన వైఎస్సార్‌ సీపీ రీజినల్‌ కోఆర్డినేటర్‌ విజయసాయిరెడ్డి, మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసులరెడ్డి, మోపిదేవి వెంకరమణ, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, మంత్రి ఆదిమూలపు సురేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జిగా మంత్రి ఆదిమూలపు సురేష్‌కు సాదర స్వాగతం పలుకుతున్నామన్నారు. కొండపిలో వైఎస్సార్‌ సీపీ విజయానికి కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. వేమూరు నియోజకవర్గంలో కార్యకర్తలు, ప్రజలతో మమేకమై వైఎస్సార్‌ సీపీ జెండా ఎగరేసేందుకు కృషి చేస్తానని వరికూటి పేర్కొన్నారు.

ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి మృతి


ప్రమాదంలో మృతి చెందిన సుబ్బయ్య

కందుకూరు: ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన మంగళవారం రాత్రి పట్టణంలోని ప్రశాంతినగర్‌ వద్ద జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... ప్రకాశం కాలనీకి చెందిన నత్తా సుబ్బయ్య(68) అనే వృద్ధుడు రోడ్డు దాటుతుండగా అదే సమయంలో కందుకూరు నుంచి వలేటివారిపాలెం వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. ప్రమాదంలో సుబ్బయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు సుబ్బయ్యను వెంటనే కందుకూరులోని ఏరియా వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స అందిస్తుండగా సుబ్బయ్య మృతి చెందాడు. ఎస్సై హనీఫ్‌ సంఘటనా స్థలాన్ని పరిశీలించి స్థానికుల నుంచి వివరాలు సేకరించారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి


ఆస్పత్రిలో మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్సై సుధాకర్‌

తర్లుపాడు: మండలంలోని గొల్లపల్లిలో ఓ యువకుడు మంగళవారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. అందిన సమాచారం మేరకు.. పొలాల వద్ద అచేతనంగా పడి ఉన్న యువకుడిని స్థానికులు గమనించి 108 వాహనంలో కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అప్పటికే యువకుడు మృతి చెందినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. కంభం ప్రభుత్వ వైద్యశాలలో మృతదేహాన్ని ఎస్సై వేముల సుధాకర్‌ పరిశీలించారు. సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతుడిని బేస్తవారిపేట మండలం మల్లవరం గ్రామానికి చెందిన మేకల కోటేష్‌(30)గా గుర్తించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. యువకుడి మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

షెడ్యూల్డ్‌ కులాలకు

మెరుగైన జీవనోపాధి

- భారీ సబ్సిడీతో సఫాయి కర్మచారీలకు మురుగు శుద్ధి వాహనాలు పంపిణీ
- రూ.2.53 కోట్ల విలువైన 8 వాహనాలు అందజేత


వాహనాలను పంపిణీ చేస్తున్న మంత్రి ఆదిమూలపు, పక్కన మాదిగ కార్పొరేషన్‌ చైర్మన్‌ కొమ్మూరి కనకారావు, డైరెక్టర్‌, అధికారులు

ఒంగోలు సెంట్రల్‌: షెడ్యూల్డ్‌ కులాలకు మెరుగైన జీవనోపాధి కల్పించటమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్‌ అన్నారు. సఫాయి కర్మచారీలకు మురుగు శుద్ధి వాహనాల కేటాయింపు కార్యక్రమంలో మంత్రి ఆదిమూలపు సురేష్‌ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీలను అన్ని విధాలుగా ఆదుకుంటోందని అన్నారు. భారీ సబ్సిడీతో సఫాయి కర్మచారీలకు మురుగు శుద్ధి వాహనాలు కేటాయించటం అందుకు నిదర్శనమన్నారు. ఒక్కో వాహనం ఖరీదు రూ.31,67,326 కాగా అందులో రూ.15,06,380ల రాయితీ ఇస్తుండగా మరో రూ.16,60,946 నేషనల్‌ సఫాయి కర్మచారిస్‌ ఫైనాన్స్‌ డెవలప్‌మెంట్‌ కార్పొరేషన్‌ (ఎన్‌ఎస్‌కేఎఫ్‌డీసీ) రుణంగా మంజూరు చేశామని చెప్పారు. ఒక్కో వాహనం ద్వారా ఐదుగురికి ఉపాధి కలుగుతుందని చెప్పారు. పారిశుధ్యానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని, అదే విధంగా ఈ విధులు నిర్వహిస్తున్న కార్మికులకు వాహనాలను అందించటం ద్వారా యాంత్రీకరణపై కూడా దృష్టి పెట్టిందని చెప్పారు. మున్సిపల్‌ ప్రాంతాల్లో సెప్టిక్‌ ట్యాంకులను శుభ్రం చేయటానికి మూడు వేల లీటర్ల సామర్థ్యం కలిగిన రూ.2.53 కోట్ల విలువైన ఎనిమిది వాహనాలు వచ్చినట్లు చెప్పారు. అందులో మార్కాపురానికి మూడు, చీమకుర్తి, కనిగిరి, గిద్దలూరు, దర్శి, ఒంగోలుకు ఒక్కొక్కటి చొప్పున కేటాయించినట్లు చెప్పారు. త్వరలోనే మరిన్ని వాహనాలు వచ్చేలా చూస్తామని చెప్పారు. కార్యక్రమంలో మాదిగ కార్పొరేషన్‌ చైర్మన్‌ కొమ్మూరి కనకారావు, ఎస్సీ కార్పొరేషన్‌ డైరెక్టర్‌ లింగంగుంట్ల రవిబాబు, జిల్లా ఎస్సీ కార్పొరేషన్‌ ఈడీ అర్జున్‌నాయక్‌, డీఆర్‌డీఏ, మెప్మా పీడీ రవికుమార్‌, ఒంగోలు మున్సిపల్‌ కమిషనర్‌ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


మురుగు శుద్ధి వాహనాలు

‘ఆడుదాం ఆంధ్రా’

పండుగ వాతావరణంలో నిర్వహించాలి

- జాయింట్‌ కలెక్టర్‌ శ్రీనివాసులు

ఒంగోలు అర్బన్‌: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలు పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించాలని, అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జాయింట్‌ కలెక్టర్‌ కె.శ్రీనివాసులు అన్నారు. పోటీలకు సంబంధించిన చేపట్టిన రిజిస్ట్రేషన్‌ ప్రక్రియ పక్కాగా పూర్తి చేయాలన్నారు. ప్రకాశంభవనం నుంచి మంగళవారం మండల స్థాయి అధికారులతో వివిధ అంశాలతో వీడియో సమావేశం నిర్వహించారు. సమావేశంలో జాయింట్‌ కలెక్టర్‌ మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్రకు సంబంధించి జిల్లాలోని ప్రతి సచివాలయ పరిధిలో నిర్దేశించిన క్రీడలకు పురుషులు, మహిళా టీములను పూర్తి స్థాయిలో ఏర్పాటు అయ్యేలా చూడాలన్నారు. స్వమిత్వ సర్వేలో ఉన్న గ్రామాలను విస్తరణ అధికారులు ప్రతిరోజు ఒక గ్రామాన్ని సందర్శించాలన్నారు. కచ్చితత్వంతో సర్వే జరిగేలా చూడాలన్నారు. జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా గ్రామాల్లో డ్రైనేజీ క్లీనింగ్‌, రోడ్లు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. ఎస్‌డబ్ల్యూపీసీ కేంద్రాల నిర్వహణ మెరుగ్గా ఉండాలన్నారు. జగనన్న హౌసింగ్‌ కాలనీల్లో ఇంకుడు గుంతల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలన్నారు. రూఫ్‌ వాటర్‌ హార్వెస్టింగ్‌ స్ట్రక్చర్‌ పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. ఉపాధిహామీ పథకం పనులకు సంబంధించి ఎంపీడీఓలు ఏరియా అధికారులు ఫీల్డ్‌ విజిట్‌ యాప్‌లో ఫొటోలను అప్‌లోడ్‌ చేయాలన్నారు. సమావేశంలో జెడ్పీ సీఈఓ జాలిరెడ్డి, డీపీఓ నారాయణరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్‌ ఎస్‌ఈ మర్దన్‌ అలీ, హౌసింగ్‌ పీడీ పేరయ్య, డ్వామా పీడీ శ్రీనారెడ్డి, సచివాలయాల నోడల్‌ అధికారి ఉషారాణి, మలేరియా నివారణ అధికారి జ్ఞానశ్రీ, బీసీ సంక్షేమ అధికారి అంజల ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగ్గా పోస్టల్‌ సేవలు

- పోస్ట్‌ మాస్టర్‌ జనరల్‌ డీఎస్‌వీఆర్‌ మూర్తి


డివిజనల్‌ పోస్టాఫీస్‌ భవనాన్ని ప్రారంభిస్తున్న మూర్తి

మార్కాపురం: ప్రజలకు మెరుగైన పోస్టల్‌ సేవలు అందించాలని విజయవాడ రీజియన్‌ పోస్టమాస్టర్‌ జనరల్‌ డీఎస్‌ఆర్‌ మూర్తి సూచించారు. మంగళవారం మార్కాపురం పోస్టల్‌ డివిజన్‌ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రీజియన్‌ పోస్టమాస్టర్‌ జనరల్‌ మాట్లాడుతూ.. ప్రజలందరికీ తపాలా సేవింగ్స్‌ ఖాతాలు, నెట్‌, మొబైల్‌ బ్యాంకింగ్‌ సేవలు, గ్రామీణ తపాలా జీవిత బీమా ఖాతాలు, ఇండియన్‌ పోస్టల్‌ బ్యాంకింగ్‌ సేవలు, డిజిటల్‌ అకౌంట్స్‌ సేవలు, డిజిటల్‌ లైఫ్‌ సర్టిఫికెట్‌ సౌకర్యాలపై అవగాహన కల్పించి, వినియోగించుకునేలా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్‌ శ్రీనివాస్ట్‌, అసిస్టెంట్‌ సూపరింటెండెంట్‌ భవానీ మోహన్‌, హెడ్‌ పోస్టమాస్టర్‌ సుబానీ, పోస్టల్‌ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

ఆత్మహత్యకు యత్నించిన యువకుడు మృతి


మోజెస్‌(ఫైల్‌)

యర్రగొండపాలెం: పోలీస్‌ స్టేషన్‌లో ఒంటిపై పెట్రోల్‌ పోసుకుని ఆత్మహత్యకు యత్నించిన యువకుడు గుంటూరులోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే.. వీధుల్లో అల్లరిగా తిరుగుతున్నాడన్న ఆరోపణపై ఈ నెల 6వ తేదీన మోజెస్‌ను, అతని తల్లిదండ్రులను సీఐ కె.మారుతీకృష్ణ పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్‌ ఇచ్చారు. అయితే కౌన్సెలింగ్‌ అనంతరం ఇంటికి వెళ్లిన మోజెస్‌ సీసాలో పెట్రోలు పోయించుకుని తిరిగి పోలీస్‌ స్టేషన్‌కు చేరుకున్నాడు. పోలీసులు దురుసుగా ప్రవర్తించారంటూ శరీరంపై పెట్రోల్‌ పోసుకుని నిప్పటించుకున్నాడు. వెంటనే స్పందించిన పోలీసులు బాధితుడిని మార్కాపురంలోని ఒక ప్రైవేట్‌ వైద్యశాలలో చేర్పించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం గుంటూరుకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మోజెస్‌ మృతి చెందాడని బంధువులు తెలిపారు. ఘటన చోటుచేసుకున్న రోజే సీఐ మారుతీకృష్ణ, ఎస్సై ఎంపీ రాజేష్‌పై మోజెస్‌ తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదును దర్శి డీఎస్పీ అశోకవర్ధన్‌రెడ్డి స్వీకరించారు.

మోజెష్‌ మృతి బాధాకరం

- మంత్రి ఆదిమూలపు సురేష్‌

పోలీస్‌ స్టేషన్‌లో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన మోజెష్‌ చికిత్స పొందుతూ మృతి చెందడం బాధాకరమని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్‌ ఆదిమూలపు సురేష్‌ ఆవేదన వ్యక్తం చేశారు. ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఇప్పటికే పోలీస్‌ ఉన్నతాధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. మోజెస్‌ పూర్తిగా కోలుకునే వరకు మెరుగైన వైద్యం అందించాలని సూచించానని, కోలుకుంటున్నాడని భావించానని, ఇంతలోనే అతను మృతి చెందడం దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. యువకుడి మృతికి సంతాపం తెలిపిన మంత్రి, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు.

జాతీయస్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక


కంచర్లవారిపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినులను అభినందిస్తున్న హెచ్‌ఎం


జాతీయస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన ఎమ్మెస్సార్‌ కళాశాల విద్యార్థినులు

కనిగిరి రూరల్‌: జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు కనిగిరిలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో ప్రతిభ చాటిన కంచర్లవారిపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు, కనిగిరి ఎమ్మెస్సార్‌ కళాశాల విద్యార్థులను హెచ్‌ఎంలు, ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, పీడీలు, ఖోఖో సంఘ నాయకులు అభినందించారు. ఈ నెల 13 నుంచి 17 వరకు కర్ణాటకలోని తిరుత్తూరులో జరిగే 33వ జాతీయస్థాయి ఖోఖో పోటీలకుఏపీ బాలుర జట్టులో కంచర్లవారిపల్లికి చెందిన 9వ తరగతి విద్యార్థులు టి.మనోజ్‌ కుమార్‌ రెడ్డి, ఏ నవనీత్‌ కుమార్‌రెడ్డి, బి.కళ్యాణిలు ఆడనున్నారు. వీరు గత నెల 25 నుంచి 27 వరకు గుంటూరు జిల్లా నర్సారావుపేటలో జరిగిన రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించి ప్రథమస్థానంలో నిలిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. క్రీడాకారులను హెచ్‌ఎం సి. విజయ భాస్కర్‌రెడ్డి, రాష్ట్ర ఖోఖో సంఘం ప్రధాన కార్యదర్శి ఎం సీతారామిరెడ్డి, జిల్లా అధ్యక్షు కార్యదర్శులు కె.భాస్కర్‌రావు, బి.కాశీవిశ్వనాథరెడ్డి, నాయకులు హనుమంతరావు, పాఠశాల ఉపాధ్యాయులు, పీడీలు అభినందించారు.

ఎమ్మెస్సార్‌ విద్యార్థుల ప్రతిభ

జాతీయస్థాయి ఖోఖో పోటీలకు కనిగిరి ఎమ్మెస్సార్‌ జూనియర్‌ కళాశాల విద్యార్థినులు ఎంపికయ్యారు. ఈనెల 13నుంచి 17 వరకు మహారాష్ట్రలోని పంచవటిలో జరిగే 67వ జాతీయస్థాయి అండర్‌ 19 ఖోఖో పోటీల్లో ఏపీ బాలికల జట్టులో కనిగిరి ఎమ్మెస్సార్‌ కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఎం సఖీయా, టి.సుస్మిత, ప్రథమ సంవత్సరం చదువుతున్న బి.శ్రీజలు ఆడనున్నారు. వీరు గత నెల కర్నూలు జిల్లాలోని ఆళ్లగడ్డలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా తరఫున పాల్గొని ప్రథమస్థానంలో నిలిచి, జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పీడీ కాశీవిశ్వనాథరెడ్డి తెలిపారు. ప్రతిభ చాటిన క్రీడాకారులను జిల్లా డీవైఈఓ శ్రీనివాసరావు, ఆర్‌ఐఓ సైమన్‌ విక్టర్‌, జిల్లా స్కూల్‌ గేమ్స్‌ కార్యదర్శి ఎం ఆదినారాయణ, రాష్ట్ర ఖోఖో సంఘ కార్యదర్శి ఎం సీతారాంరెడ్డి, ఎమ్మెస్సార్‌ ట్రస్‌ అడ్వయిజర్‌ డీ కృష్ణారెడ్డి, ప్రిన్సిపాల్‌ టీ వెంకటరెడ్డి, పీడీలు, అధ్యాపకులు, అభినందించారు.

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ


ఆధారాలు సేకరిస్తున్న క్లూస్‌ టీం


వివరాలు తెలుసుకుంటున్న ఎస్సై మాధవరావు

- 10 సవర్ల బంగారు ఆభరణాలు, రూ.60 వేల నగదు అపహరణ

కనిగిరి రూరల్‌: మండలంలోని అడ్డరోడ్డులో ఓ ఇంట్లో చోరీ జరిగింది. వివరాల్లోకి వెళితే.. మండలంలోని అడ్డ రోడ్డులో పాలగిరి విజయమ్మలు చిల్లర కొట్టు పెట్టుకుని జీవనం సాగిస్తోంది. ఈ క్రమంలో రెండ్రోజుల క్రితం కుమార్తెతో కలిసి ఆస్పత్రికి చెకప్‌ కోసం హైదరాబాద్‌ వెళ్లారు. తిరిగి మంగళవారం ఇంటికి వచ్చి చూడగా ఇంటి తాళాలు, బీరువా తాళాలు పగులకొట్టి ఉన్నాయి. ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో దుండగులు తాళాలు పగులకొట్టి ఇంట్లోకి ప్రవేశించి బీరువాలోని బంగారు ఆభరణాలు, నగదు, ఇంటి స్థలాల డాక్యుమెంట్లు, ప్రాంసరీ నోట్లు దొంగలించుకుని వెళ్లినట్లు గుర్తించారు. సుమారు 10 సవర్ల బంగారు ఆభరణాలు, రూ.60 వేల నగదు, ప్రామిసరీ నోట్లు, డ్యాక్యుమెంట్లు అపహరించుకుని వెళ్లారని బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. డీఎస్పీ రత్నాకర రామరాజు, సీఐ శివ రామ కృష్ణారెడ్డి, ఎస్సై కె.మాధవరావు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఒంగోలు క్లూస్‌ టీం ఘటనా స్థలంలో ఫింగర్‌ ప్రింట్‌ ఆధారాలు సేకరించారు. అడిషనల్‌ ఎస్పీ శ్రీధర్‌బాబు మంగళవారం రాత్రి చోరీ జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఏఎస్సైకు రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానం


ఎస్పీ మలికాగర్గ్‌ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న ఏఎస్సై వెంకటలక్ష్మి

మద్దిపాడు: స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సైగా పనిచేస్తున్న వెంకట లక్ష్మి రాష్ట్రస్థాయి పోటీల్లో 40 ప్లస్‌ కేటగిరీలో 100 మీటర్ల హార్డిల్స్‌లో ప్రథమస్థానం కైవసం చేసుకున్నారు. 4 x100 మీటర్ల రిలే పరుగులో కాంస్య పతకం సాధించారు. ఈ నెల 9,10 తేదీల్లో తిరుపతి ఎస్వీ యూనివర్సిటీలో జరిగిన 32వ స్టేట్‌ మాస్టర్స్‌ అథ్లెటిక్స్‌ చాంపియన్‌షిప్‌ రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఎస్‌ఐ వెంకట లక్ష్మిని ఎస్పీ మలికా గర్గ్‌ ప్రత్యేకంగా అభినందించారు. ఫిబ్రవరిలో పూనేలో జరగనున్న జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

ఉద్యోగావకాశాలు వినియోగించుకోండి

- యువతకు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి లోకనాథం సూచన


సభలో మాట్లాడుతున్న వక్తలు

ఒంగోలు టౌన్‌: ఉద్యోగం చిన్నదా పెద్దదా అని ఆలోచించకుండా నిరుద్యోగ యువత తమకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ఆర్‌.లోకనాథం అన్నారు. మంగళవారం ఒంగోలులోని హర్షిణి డిగ్రీ కళాశాలలో మినీ జాబ్‌మేళా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కార్యాలయం, సీడాప్‌ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ జాబ్‌మేళాకు 74 మంది నిరుద్యోగ యువతీ యువకులు హాజరయ్యారు. అందులో 23 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి మాట్లాడుతూ.. యువత జీవితంలో ఒక్కో మెట్టు ఎక్కుతూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జాబ్‌మేళాలు నిర్వహిస్తోందని జిల్లా ఉపాధి కల్పన అధికారి టి.భరద్వాజ్‌ పేర్కొన్నారు. యువతీ యువకులు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో హర్షిణి కళాశాల ప్రిన్సిపాల్‌ డాక్టర్‌ అంజనేయలు, ప్లేస్‌మెంట్‌ ఎగ్జిక్యూటివ్‌ షేక్‌ బాషా, హెచ్‌ఆర్‌ సాయి ప్రణీత, ఆర్‌.అనూష, షేక్‌ అబ్దుల్‌ రహమాన్‌, స్కిల్‌ హబ్‌ కో ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

ఏపీలో వస్త్ర రంగ అభివృద్ధిపై ఎంపీ మాగుంట ప్రశ్న

ఒంగోలు: మిల్లు, చేనేత వస్త్రాల ప్రధాన కేంద్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై పార్లమెంట్‌లో ఒంగోలు ఎంపీ మాగుంట లిఖితపూర్వకంగా ప్రశ్నించారు. దీనిపై కేంద్ర జౌళి శాఖ సహాయ మంత్రి దర్శన జర్దోష్‌ సమాధానమిచ్చారు. మిల్లు, చేనేతవస్త్ర తయారీ, ఎగుమతిలో భారీ సమర్థత కలిగిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను గుర్తించామన్నారు. వస్త్ర రంగ అభివృద్ధికి తగిన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రధానమంత్రి మెగా ఇంటిగ్రేటెడ్‌ టెక్స్‌టైల్‌ రీజియన్‌ అండ్‌ అప్పారెల్‌ పథకం, సమగ్ర వస్త్ర పర్యావరణ వ్యవస్థ ఏర్పాటుకు టెక్స్‌టైల్‌ క్లస్టర్‌ అభివృద్ధి పథకం, ఎగుమతుల పెంపునకు ప్రొడక్షన్‌ లింక్డ్‌ ఇన్సెంటివ్‌ పథకాన్ని, వస్త్ర రంగ సామర్థ్యం పెంపుదలకు సామర్థ్‌ పథకాన్ని, వస్త్ర రంగ పరిశోధన ప్రోత్సాహకానికి, పర్యావరణ అభివృద్ధికి నేషనల్‌ టెక్నికల్‌ టెక్స్‌టైల్‌ మిషన్‌ పథకాన్ని, ముడిసరుకు అందుబాటులో ఉంచేందుకు రా మెటీరియల్‌ సప్లయ్‌ పథకాన్ని, నేత కార్మికులు, కళాకారుల సంక్షేమం, సాంస్కృతిక వారసత్వ ప్రచారానికి నేషనల్‌ హ్యాండ్‌లూమ్‌ అండ్‌ హ్యాండీక్రాఫ్ట్‌ డెవలప్‌మెంట్‌, వస్త్ర యంత్రాల పెంపుదలకు టీయూఏఎఫ్‌ఎస్‌ పథకాన్ని అమలు చేస్తోందని వివరించారు.


ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి జన్మదినం సందర్భంగా ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శుభాకాంక్షలు తెలియజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్‌ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కేపీ నాగార్జునరెడ్డి, మద్దిశెట్టి వేణుగోపాల్‌, వైఎస్సార్‌ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, పీడీసీసీబీ చైర్మన్‌ వైఎం ప్రసాద్‌రెడ్డి, మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, వేడుకలకు హాజరైన అభిమానులు

సాక్షి క్లాసిఫైడ్స్

Services

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి ఈరోజు ఆన్‌లైన్‌ ధరకు కొనబడును. స్పాట్‌క్యాష్‌ (100% జెన్యూన్‌) సంప్ర : ✆ 945 945 3338 [B-788]

Wanted

■ వంట మనిషి కావలెను. ఎలాంటి బాధ్యతలు లేని ఆరోగ్యంగల వంటరి మహిళ – వంట మనిషి కావలెను. జీతం+వసతి కల్పించబడును. ✆ 7416163403, 9440404547. [O-191998]

■ ఒంగోలు పట్టణ వివాహిత మహిళలకు ప్రముఖ కంపెనీలో పర్మనెంట్‌ జాబ్‌ అవకాశం Q:డిగ్రీపాస్‌, A:30సం॥పైన జీ॥17,000/-సం॥ ✆ 90006 34709, 92471 24530. [O-191995]

■ విజయవాడలో ఇంటి దగ్గరేవుండి పేషెంట్స్‌లను / పెద్దవారిని చూసుకొనుటకు అనుభవం ఉన్న M/F కేర్‌టేకర్స్‌ / నర్సులు కావలెను. రూమ్‌ + భోజనం + మంచి జీతం. ✆ 91608 35559, 78158 35561 [B-516]

వివరాలకు సంప్రదించండి : క్లాసిఫైడ్స్‌ : ఒంగోలు 90102 02856 90102 02762

■ అర్జెంటుగా సిమెంట్‌ ఫ్యాక్టరీలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్‌ కావలెను. జీతం : 16,000/- అతి తక్కువ రేటులో భోజనం, ఉచిత రూం సౌకర్యం సంప్ర॥ 9052124024, 8970337211 [Y-784391]

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచేజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్‌ టైమ్‌ / ఫుల్‌ టైమ్‌ గా వర్క్‌ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 9177736926. [M-1221938]

■ వర్క్‌ ఫ్రం హోమ్‌. డిజిటల్‌ వర్క్‌ వయస్సు 18 to 55 మధ్య. Qul: 10th /ఇంటర్‌/డిగ్రీ ఆపైన. Part/Full అవకాశం. Deenarmai ✆ 95155 54748 [B-7]

■ త్రివేణి హోంకేర్‌ హైదరాబాద్‌ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్‌ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ: 18k. ఫోన్‌: 9160900024 / 9640400073. [HA-953]

■ Urgent Requirement of Field Officer to work in Security Agency. Cont: ✆ 8008 545 666, 751 9999 555 [B-788054]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్‌ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్‌ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్‌ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్‌ / డిపాజిట్‌ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నవ దిశ

ఆర్టికల్ 370 ఎత్తివేతను సుప్రీంకోర్ట్ సమర్థించింది. జమ్ము-కశ్మీర్‌లకు రాష్ట్రహోదా ఇచ్చి ఎన్నికలు నిర్వహించమంది. మరోవైపు అక్కడ యువగళాలు మారుతున్న కశ్మీర్‌ను గానం చేస్తున్నాయి. 14 ఏళ్ల ర్యాపర్ హుమైరా జా విడుదల చేసిన పాట 'బదల్తా కశ్మీర్' మార్పును ఆహ్వానిస్తూ కొత్త ఆశను రేపుతోంది. హుమైరా జా పాటను భారత ప్రభుత్వం ఇన్‌స్టాలో షేర్ చేసింది. 'నేను ఇలాగే ముందుకెళ్తాను' అంటున్న హుమైరా పరిచయం.


హుమైరా జా

బదలా కశ్మీర్

'బద్‌లా జొ కశ్మీర్... బద్‌లా హై సారా దౌర్' అని పాడుతోంది హుమైరా జా.

'కశ్మీర్ మారుతోంది... కశ్మీర్ ధోరణి మారుతోంది... అభివృద్ధి వైపు అడుగులు వేస్తోంది' అంటూ ఆమె పాడిన పాట ఇప్పుడు కశ్మీర్‌వాసులనే కాదు, దేశాభిమానులను కూడా ఆకర్షిస్తోంది. హుమైరా ఈ పాటను ఎం.సి.రా అనే మరో ర్యాపర్ కలిసి పాడింది. కశ్మీర్‌లో తాజా అభివృద్ధి పరిణామాలను పాటలో మిళితం చేస్తూ వీరు విడుదల చేసిన 'బదల్తా కశ్మీర్' పాట కశ్మీర్ భవిష్యత్తు మీద ఆశను కలిగిస్తోంది.

'మా నానమ్మ, తాతయ్యల కాలంలో కశ్మీర్ ఎలా ఉండేది... (ఆర్టికల్ 370 ఎత్తేశాక) ఇప్పుడు ఎలా ఉందనేది నేను వారి మాటల్లో విన్నాను. నా కళ్లారా చూశాను. ఇక్కడ జరిగిన జి 20 సమ్మిట్, శ్రీనగర్‌ను స్మార్ట్‌సిటీగా తీర్చిదిద్దడం, కొత్త టన్నెల్స్ ఏర్పాటు... ఇంతకు ముందు చూడలేదు. మా ఊరు కంగన్ నుంచి శ్రీనగర్‌కు వెళ్లాలంటే గతంలో గంటన్నర పట్టేది. ఇప్పుడు గండర్‌బల్ దగ్గర బ్రిడ్జి కట్టాక ముప్పై నిమిషాల్లో వెళ్లిపోతున్నాము. ఇదంతా మారుతున్న కశ్మీరే' అంటుంది హుమైరా జా.

తొమ్మిదో తరగతి చదువుతున్న హుమైరా అలవోకగా ర్యాప్ సాంగ్స్ రాసి పాడుతుంది. హిందీ, ఉర్దూ, ఇంగ్లిష్ పదాలను టక్కున పట్టేట్టుగా వాడుతూ పాటలు రాసి పాడటం వల్ల గతంలోనే గుర్తింపు పొందినా 'బదల్తా కశ్మీర్' పాటతో ప్రపంచానికి తెలిసింది.

'నేను రెండో క్లాస్‌లో ఉండగా యోయో హనీసింగ్ రాప్ ఆల్బమ్ విన్నాను. అది నాకు చాలా నచ్చింది. ఆ వయసులోనే అలా ర్యాప్ పాటలు ట్రై చేసేదాన్ని. అప్పుడే బజ్‌రంగి భాయ్‌జాన్ (2015) సినిమా షూటింగ్ మా ఏరియాలో జరిగితే అందులోని బాల నటి హర్షాలికి నేను బాడీ డబుల్ (డూప్)గా నటించాను. అలా నేను కూడా సినిమాల్లో నటించాలనుకున్నానుగానీ మా కశ్మీర్‌లో సినిమా పరిశ్రమ లేదు. అందుకని ర్యాపర్‌గా రాణించాలని నిశ్చయించుకున్నాను' అంటుంది హుమైరా.

కశ్మీర్‌లో ప్రతి ఏటా జరిగే 'ర్యాప్ బ్యాటిల్' పోటీల్లో పాల్గొని 2022, 2023 సంవత్సరాల్లో టైటిల్ గెలిచింది హుమైరా. '2022లో 15 మంది అబ్బాయిలు నాకు పోటీగా వచ్చారు. నేను ఒక్కదాన్నే ఆడపిల్లను. నేనే గెలిచాను' అంటుంది హుమైరా. 'కశ్మీర్‌లో అమ్మాయిలు స్పోర్ట్స్‌లో, కళల్లో, చదువులో, ఉద్యోగాల్లో రాణిస్తున్నారు. ఆ విషయాన్ని నా పాటలో చెప్పాను' అందామె.

ఈ పాటలోనే మేల్ వాయిస్ ఇచ్చిన ఎం.సి.రా 'ఇక్కడ ఇప్పుడు జీన్స్ ప్యాంట్ అమ్మాయిలు తొడుక్కుంటున్నారు. బట్టల్ని బట్టి వారిని జడ్జ్ చేసే రోజులు పోయాయి' అనే లైన్‌లు పాడాడు.

హుమైరా, ఎం.సి.రా కలిసి 'మై కశ్మీరి... మేరా దేశ్ హై హిందూస్తాన్' అని పాటను ముగిస్తారు.


హుమైరా జా

ఈ పాటలో హుమైరా 'టెర్రరిస్టులకు ఇక్కడ చోటు లేదు. అనవసరంగా ఎవరి రక్తం పారడానికి వీల్లేదు' అనే లైన్లు పాడింది. 'నువ్వు చూపుతున్న అభివృద్ధి ఉత్తుత్తదే. అసలు వాస్తవం వేరే ఉంది అని కొందరంటున్నారుగా' అని విలేకరులు ప్రశ్నిస్తే 'అది వారి దృష్టి కోణం. ఇది నా దృష్టి కోణం' అంటుంది హుమైరా.

'కొంతమంది నన్ను ట్రోల్ చేస్తున్నారు. నేను పట్టించుకోను. నేను ఇలాగే ముందుకెళతాను. నా వెనుక ఒక్కరు నిలబడినా చాలు' అందామె.

కశ్మీర్ వెనుక హుమైరా వెనుక ఇప్పుడు చాలామంది ఉన్నారు. కశ్మీర్ అభివృద్ధికి అందరూ ప్రయత్నిస్తే 'నయా కశ్మీర్' దగ్గరిలోనే సాధ్యమవుతుంది.

ఛావీ రాజావత్ రాజస్థాన్‌లోని సోడా గ్రామంలో పుట్టి పెరిగింది. పట్నంలో ఉన్నత చదువులు చదివి, కళ్లు చెదిరే ప్యాకేజీతో కార్పొరేట్ ఉద్యోగంలో చేరింది. కానీ, చేస్తున్న ఉద్యోగాన్ని వదిలి గ్రామానికి వెళ్లింది. సర్పంచ్‌గా ఎన్నికల్లో నిలబడి గెలిచింది. పదేళ్లపాటు సర్పంచ్‌గా పనిచేసింది. మొదటి ఎంబీయే మహిళా సర్పంచ్‌గా వార్తల్లో నిలిచి, యుఎన్‌లో ప్రసంగం చేసింది. గ్రామాన్ని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దింది. ఇప్పుడు గ్రామాభివృద్ధికి కృషి చేస్తూనే, హోటల్ వ్యాపారం చేస్తోంది. ఆసక్తి గలవారికి గుర్రపు స్వారీలో శిక్షణ ఇస్తోంది.

ఊరు రమ్మంది..!

ఒక ఎంబీయే సర్పంచ్.. ఒక మోడల్ గ్రామం

"2010లో తొలిసారి సర్పంచ్ అయినప్పుడు గ్రామ పరిస్థితి ఏ మాత్రం బాగా లేదు. గ్రామం తీవ్ర కరువుతో అల్లాడిపోయింది. సాగునీరు లేదు. 13-14 సంవత్సరాలుగా రుతుపవనాలు లేవు. భూగర్భ జలాలను వాడుకోలేకపోయేవారు. 3-4 గంటలకు మించి విద్యుత్ సరఫరా లేదు. రోడ్లు శిథిలావస్థకు చేరుకున్నాయి. డ్రైనేజీ వ్యవస్థ అధ్వాన్నంగా ఉంది. ఈ సవాళ్లతో సోడా పంచాయితీ సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టాను. మొదటి టర్మ్‌లో కొన్ని పనులు పూర్తయ్యాయి.

మా ఊరు తనవైపు లాగింది..

మా తాత బ్రిగేడియర్ రఘుబీర్‌సింగ్ 1990 వరకు సర్పంచ్‌గా చేశారు. నాకు మా ఊరు అంటే ఎప్పుడూ ఇష్టమే. బెంగుళూరులోని రిషి వ్యాలీ స్కూల్, జైపూర్‌లోని మాయో కాలేజీ గర్ల్స్ స్కూల్‌లో చదువుకున్నాను. వేసవి సెలవులు వచ్చినప్పుడల్లా మా ఊరిలోనే ఉండేదాన్ని. ఢిల్లీలోని మహిళా శ్రీరామ్ కాలేజీ నుండి డిగ్రీ తీసుకున్నాక, పూణెలోని బాలాజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మోడ్రన్ మేనేజ్‌మెంట్ నుండి ఎంబీయే పూర్తి చేశాను. ఏడేళ్లపాటు కార్పొరేట్ సెక్టార్‌లో వర్క్ చేశాను. లక్షల రూపాయల జీతం. కానీ, మా ఊరు వైపు నన్ను తన వైపు లాగింది.

■ మహిళకు రిజర్వ్ అని..

2010లో మా గ్రామ పంచాయితీ మహిళలకు రిజర్వ్ చేయబడింది. అప్పుడు మా ఊరి పెద్దలు నన్ను ఎన్నికల్లో నిలబడమని అడిగారు. ఆ సమయంలో సర్పంచ్‌ని అవ్వాలనే ఆలోచన కూడా చేయలేదు. గ్రామస్తులు మా అమ్మ నాన్నలను అడిగారు. 'ఏం చేయాలనుకున్నా తన ఇష్టం, మా బలవంతం ఉండదు' అని చెప్పారు. నాకు అప్పటి వరకు గ్రామ సభలు ఎలా జరుగుతాయి, పంచాయితీలకు నిధులు ఎలా వస్తాయో తెలియదు. ఆ విషయాలను గ్రామస్తులే చెప్పారు. ఆ విధంగా పంచాయితీ ఎన్నికల్లో నిలబడి, గెలిచాను. మా ఇంట్లో మా తాత తర్వాత నేను సర్పంచ్‌ని అయ్యాను.

■ వర్షపు నీటి సంరక్షణ

ముందుగా ఊరి భవితవ్యాన్ని ఒంటరిగా మార్చలేమని, ప్రజలంతా కలిసికట్టుగా కృషి చేస్తేనే గ్రామం అభివృద్ధి చెందుతుందని అందరికీ స్పష్టంగా చెప్పాను. నేను వ్యూహంతో పనిచేయడం ప్రారంభించాను. ప్రభుత్వం, ప్రైవేట్ రంగం, గ్రామాలను అనుసంధానించడం, కరువును ఎదుర్కోవడం నేను ఎదుర్కొన్న అతిపెద్ద సవాళ్లు. గ్రామంలోని నీటివనరులన్నీ పూడికతో నిండిపోయాయి. సుమారు 100 ఎకరాల్లో విస్తరించి ఉన్న నీటి వనరుల్లో పూడిక మట్టిని తొలగించేందుకు లక్షల రూపాయలు సేకరించి, ఖర్చు చేశాం.

■ మహిళలు ముందు

గ్రామపంచాయితీ నా కుటుంబం లాంటిది. నేను మీటింగులు పెట్టడం మొదలు పెట్టగానే ఏయే ప్రాజెక్టుల్లో ఎలా పనిచేస్తున్నానో చెప్పేదాన్ని. ఈ ప్రాజెక్టుల గురించి వారు ఏమనుకుంటున్నారో అందరి అభిప్రాయాలు తెలుసుకునేదాన్ని. అలాగే, ఎంత డబ్బు ఖర్చు అవుతుందో కూడా వివరించేదాన్ని. పనులు సజావుగా అయ్యేలా అధికారులను కలిసి ఆరా తీయమని గ్రామస్తులకు చెప్పేదాన్ని. మహిళల బృందం డిజైనర్ ల్యాంప్‌లు, కొవ్వొత్తులు, మసాలా దినుసులు వంటి ఉత్పత్తులు తయారు చేయడం మొదలుపెట్టారు. ఇవి మంచి ధరకు అమ్ముడు పోవడం మొదలయ్యింది. దీంతో మహిళల జీవితం మెరుగుపడింది. రెండేళ్లలో 950 ఇళ్లకు గాను 800 మరుగుదొడ్లు నిర్మించాం. 24 గంటలూ కరెంట్ అందుబాటులోకి వచ్చింది.

■ రోడ్ల ప్రాధాన్యత

నా ఎజెండాలో రోడ్ల ప్రాధాన్యత స్పష్టంగా ఉంచాను. ముందు ప్రైవేట్ బస్సుల సహాయం తీసుకున్నాను. బాలికల కోసం పాఠశాల, మహిళల స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేశాను. మూత పడిన బి.ఎడ్ కాలేజీని స్వాధీనం చేసుకొని దానిని బాలికల చదువుకోసం కేటాయించాను. ఓ ప్రైవేట్ కంపెనీ 200 టేబుళ్లు, బెంచీలను అందజేసి మా వెన్ను తట్టింది.


ఛావీ రాజావత్





■ అందరికీ బ్యాంకు ఖాతా..

సర్పంచ్ అయిన ఐదేళ్లలోనే రోడ్లు, డ్రైన్లు, అందరికీ బ్యాంకు ఖాతా తెరిపించాను. ఎప్పుడూ ఫీల్డ్ వర్క్‌లోనే ఉండేదాన్ని. బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాల, చదువు ప్రాముఖ్యతను వివరించేదాన్ని.. నా స్వభావం అందరినీ కలుపుకొని ఉంటుంది. ఐక్యరాజ్య సమితి 11వ ఇన్ఫో పావర్టీ వరల్డ్ కాన్ఫరెన్స్‌ను నిర్వహించినప్పుడు మొదటి సారి భారతదేశం నుండి ఒక మహిళా సర్పంచ్‌గా దేశం తరపున ప్రాతినిధ్యం వహించాను. ఇది నాకు గర్వంగా అనిపించింది. అక్కడ వారందరి మదిలో సర్పంచ్ అంటే తలపై ముసుగు వేసుకుని ఉన్న గ్రామస్థురాలు అనుకున్నారు. కానీ, నన్ను కార్పొరేట్ లుక్‌లో చూసి అందరూ ఆశ్చర్యపోయారు. సోడా విలేజ్ అభివృద్ధికి డబ్బు కంటే వ్యక్తులు, అందరి సమష్టి కృషి అవసరం అని ఫోరమ్‌లో చెప్పాను.

రెండుసార్లు సర్పంచ్‌గా నా విధులను నిర్వర్తించాను. తర్వాతి వారికి అవకాశాలు ఇవ్వాలని నేను మళ్లీ పోటీ చేయలేదు. ఇప్పుడు హోటల్‌ని నిర్వహిస్తున్నాను. గుర్రపు స్వారీ వచ్చు కాబట్టి, ఆసక్తి గలవారికి శిక్షణ ఇస్తున్నాను' అని వివరిస్తుంది ఈ యంగ్ లీడర్.

"ఎదుటి వారు చెప్పేది శ్రద్ధగా వింటే మనకు తెలియని ఎన్నో ప్రశ్నలకు సమాధానాలు దొరుకుతాయి. ప్రధాని నరేంద్ర మోదీ మన్‌కీబాత్ కార్యక్రమంలో అనేక విషయాలను ప్రస్తావిస్తుంటారు. వాటిలో ఒకటి నన్ను ఏకంగా ఎంట్రప్రెన్యూర్‌గా మార్చింది. ఈరోజు నేను ఆర్గానిక్ ఎంట్రప్రెన్యూర్‌గా ఎదిగాను. అదే మన్‌కీ బాత్ కార్యక్రమంలో నన్ను ప్రశంసించడం ఎంతో సంతోషంగా ఉంది" అని చెబుతూ తెగ మురిసిపోతోంది వర్ష.


వర్ష

బాత్ చూపిన బాట

కర్ణాటకలోని చామరాజ్‌నగర్ జిల్లా ఆలహళ్లీ గ్రామానికి చెందిన వర్ష ఎమ్‌టెక్ చదివింది. చదువు పూర్తి కాగానే అందరిలా ఉద్యోగం కోసం చూడకుండా సరికొత్తగా ఏదైనా చేయాలనుకుంది. ఈ క్రమంలోనే ఏం చేయాలా అని ఆలోచిస్తున్న వర్ష.. ఓ రోజు అనుకోకుండా మన్‌కీబాత్ వినింది. ఆ కార్యక్రమంలో అరటి ఆకులను ఉపయోగపడే వనరులుగా ఎలా మారుస్తున్నారో మోదీ ప్రస్తావించారు. ప్రకృతిని ఇష్టపడే వర్షకు ఇది బాగా నచ్చడంతో.. అరటి బోదె, ఆకులతో హ్యాండిక్రాఫ్ట్స్ తయారు చేయాలని నిర్ణయించుకుంది.



వీడియో చూసి...

అరటి కాండాలను ఉపయోగపడే వస్తువులుగా ఎలా మార్చాలో వర్షకు తొలుత అర్థం కాలేదు. తరువాత యూట్యూబ్‌లో వెతికి ఒక వీడియో ద్వారా కొంత సమాచారం తెలుసుకుంది. కోయంబత్తూరు, తమిళనాడులోని మరికొన్ని ప్రాంతాల్లో అరటి వ్యర్థాలను అందమైన వస్తువులుగా ఎలా మారుస్తున్నారో వివరంగా తెలుసుకుంది. ఆ తరవాత వ్యాపారానికి కావాల్సిన యంత్రాలను కొనుగోలు చేసి ఉమ్మతూరు సమీపంలో 'ఆకృతి ఇకోఫ్రెండ్లీ' పేరిట ఎంటర్‌ప్రైజ్‌ను ఏర్పాటు చేసింది.

అరటికాండాలు, ఆకులను సేకరించి యంత్రాలతో ప్రాసెస్ చేసి నారతీసి, ఫ్లోర్‌మ్యాట్స్, బ్యాగ్స్, పర్సులు, హ్యాండీ క్రాఫ్ట్స్, అరటి గుజ్జు నుంచి తీసిన రసంతో సహజసిద్ధమైన ఎరువులు తయారు చేసి విక్రయిస్తోంది. కస్టమర్ల నుంచి మంచి ఆదరణ లభించడంతో ఆర్గానిక్ షాపులు, గూగుల్, ఫ్లిప్‌కార్ట్, అమేజాన్ వంటి ఆన్‌లైన్ షాపుల్లో సైతం ఆకృతి వస్తువుల విక్రయాలు జరుగుతున్నాయి. ఇలా అరటి వ్యర్థాలను అందమైన వస్తువులుగా మారుస్తూ కొంతమందికి ఉపాధి కల్పించడంతోపాటు.. రైతులకు ఆదాయం వచ్చేలా చేస్తోంది వర్ష.

వర్ష తన భర్త శ్రీకాంత్ సాయంతో చేస్తున్న ఈ ఇకో-ఫ్రెండ్లీ బిజినెస్ గురించి తెలియడంతో కొన్ని కంపెనీల నుంచి భారీగా ఆర్డర్లు వస్తున్నాయి. "భవిష్యత్‌లో తన వ్యాపారాన్ని మరింత విస్తరించి ఎక్కువమందికి ఉపాధి కల్పిస్తాను" అని వర్ష చెబుతోంది. గ్రామాల్లోని మహిళలు సైతం వ్యాపారవేత్తలుగా మారేందుకు, ఉద్యోగం దొరకనివారు ఉపాధిని ఇలా సృష్టించుకోవచ్చని చెప్పడానికి ఉదాహరణగా నిలుస్తోంది వర్ష. నవంబర్ నెల మన్‌కీ బాత్ కార్యక్రమంలో వర్ష ఎంట్రప్రెన్యూర్ జర్నీ గురించి మోదీ ప్రస్తావించడం విశేషం.

కొత్త సంవత్సరం దగ్గరలో ఉంది.
కొత్త సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ 'హ్యాపీ న్యూ ఇయర్' పాట పాడగానే సరిపోతుందా?
'పాటతోపాటు ప్రణాళిక కూడా ఉంది' అంటుంది మన జెన్ జెడ్.
కొత్త సంవత్సరంలో జెన్ జెడ్ లక్ష్యాలు, ప్రణాళికలు, అభిరుచులకు సంబంధించి
'ట్రెండ్ టాక్ రిపోర్ట్-2024' అద్దం పడుతోంది.

యూత్ పల్స్

Generation Z

భవిష్యత్ చిత్ర 'వర్ణ'మాల

గతం సంగతి ఎలా ఉన్నా భవిష్యత్ కార్యాచరణకు సంబంధించి నిర్ణయాత్మక నిర్ణయాలు తీసుకోవడంలో యువతరం ముందు ఉంటుంది. అభిరుచుల నుంచి కెరీర్ ఆప్షన్స్ వరకు కొత్తగా ఆలోచిస్తోంది.

'కాలేజీ చదువు పూర్తయిన తరువాత వైట్-కాలర్ జాబ్ తెచ్చుకోవాలి' అనేది సంప్రదాయ ఆలోచన. అయితే యువతరంలో అందరూ ఇలాగే ఆలోచించడం లేదు. 'కంఫర్టబుల్ లైఫ్‌స్టైల్'కు మాత్రమే ప్రాధాన్యత ఇవ్వడం లేదు. దీనికి కారణం జెనరేటివ్ ఏఐ. జెనరేటివ్ ఏఐ ప్రభావంతో వైట్-కాలర్ జాబ్స్‌కు ఉద్యోగభద్రత తక్కువ అనే అభిప్రాయం ఉంది. పియర్సన్ రిపోర్ట్ ప్రకారం జెనరేటివ్ ఏఐ వల్ల వైట్-కాలర్ ఉద్యోగాలలో 30 శాతం రిప్లేస్‌మెంట్ జరుగుతుంది. వైట్-కాలర్ జాబ్‌లతో పోల్చితే బ్లూ-కాలర్ జాబ్‌లకు అధిక ఉద్యోగ భద్రత ఉంది. రోబోట్స్ చేయలేని పనులు వీటిలో ఉండడమే కారణం. ఈ పనులు చేయడానికి ప్రత్యేక శిక్షణ, నైపుణ్యం అవసరం. అయితే జెన్ జెడ్‌లో ఎక్కువమంది ఈ హై-డిమాండ్ ఫీల్డ్‌పై ఆసక్తి ప్రదర్శించడం లేదు.

వైట్-కాలర్ జాబ్, బ్లూ-కాలర్ జాబ్ అనేదానితో సంబంధం లేకుండా ప్రతి ఉద్యోగికి విశ్లేషణాత్మక ఆలోచన విధానం, సమస్య పరిష్కార నైపుణ్యం, సమర్థవంతమైన కమ్యూనికేషన్, స్ట్రెస్ మెనేజ్‌మెంట్ స్కిల్స్... మొదలైన వాటికి సంబంధించి ప్రొఫెషనల్ స్కిల్స్ అవసరం. వీటిపై జెన్ జెడ్ ఆసక్తి ప్రదర్శిస్తోంది.

నిర్ణయాలు తీసుకోవడంలో 'లైఫ్‌స్టైల్' అనేది కీలకపాత్ర పోషిస్తోంది. డబ్బు నుంచి ఫ్రీ టైమ్ అండ్ ఫ్లెక్సిబిలిటీ వరకు ఎన్నో విషయాలను దృష్టిలో పెట్టుకుంటుంది జెన్ జెడ్.

ఇండియా, యూఎస్, యూకే, బ్రెజిల్, సౌత్ కొరియా దేశాలలోని జెన్ జెడ్ ట్రెండ్స్‌కు సంబంధించి 'ట్రెండ్ టాక్ రిపోర్ట్'ను విడుదల చేసింది ఇన్‌స్టాగ్రామ్. వర్త్ గ్లోబల్ స్టైల్ నెట్‌వర్క్ (డబ్ల్యూజీఎస్ఎన్)తో కలిసి నిర్వహించిన ఈ సర్వేలో 2024 సంవత్సరానికి సంబంధించి ఫ్యాషన్, బ్యూటీ, సోషల్ మీడియా, ఫ్రెండ్‌షిప్‌కు సంబంధించిన ప్రశ్నలు జెన్ జెడ్‌ను అడిగారు.

ఈ రిపోర్ట్ ప్రకారం ఫ్యాషన్ ట్రెండ్స్, బ్యూటీ అండ్ ఫుడ్ విభాగాలలో మన దేశం ట్రెండ్ సెట్టర్‌గా ఉంది. ఫుడ్ విషయానికి వస్తే కొత్త రుచులను ఆస్వాదించడానికి ఆసక్తి చూపుతున్నారు. ఇతరుల కంటే భిన్నంగా కనిపించే వస్త్రధారణకు ప్రాధాన్యత ఇస్తున్నారు. కొత్త హెయిర్‌స్టైల్‌ను ఎంపిక చేసుకుంటున్నారు.

2024కు సంబంధించి 'జెన్ జెడ్' ప్రాధాన్యతలలో హెల్త్, ట్రావెల్, కెరీర్‌లు మొదటి స్థానంలో ఉన్నాయి.

తమ కెరీర్‌పై ప్రధానంగా దృష్టి పెట్టబోతున్నట్లు 43 శాతం మంది తెలియజేశారు. ఇతర దేశాలతో పోల్చితే మన 'జెన్ జెడ్' వ్యాపారానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోంది. సంపద సృష్టికి వ్యాపారమే మార్గం అని చెబుతోంది.

మన దేశంలో 'జెన్ జెడ్'లో ఎక్కుమంది స్పోర్ట్స్‌కు సంబంధించి సూపర్ ఫ్యాన్స్ ఉన్నారు.

లైఫ్ అడ్వైజ్, తమ ప్రొఫెషన్‌కు సంబంధించి కంటెంట్‌కు ప్రాధాన్యత ఇచ్చేవారి సంఖ్య ఎక్కువగానే ఉంది.

జీఆర్‌డబ్ల్యూఎం(గెట్ రెడీ విత్ మీ)లాంటి క్రియేటివిటీతో కూడిన ఫ్యాషన్ ట్రెండ్స్‌పై అమిత ఆసక్తి ప్రదర్శిస్తున్నారు. మన దేశంలో జెన్ జెడ్‌లో 44 శాతం మంది సొంత ఆలోచనలకు ప్రాధాన్యత ఇచ్చే డీఐవై(డూ-ఇట్-యువర్ సెల్ఫ్) విధానాన్ని ఇష్టపడుతున్నారు.

సంగీతం విషయానికి వస్తే ఏఆర్ రెహమాన్, శ్రేయా ఘోషల్, అనిరుథ్ నుంచి సౌత్ కొరియన్ మ్యూజిక్ బ్యాండ్ 'బీటీఎస్ ఆర్మీ' వరకు ఇష్టపడుతున్నారు. వారికి నచ్చిన వీడియో గేమ్స్‌లో ఫోర్ట్‌నైట్, కాల్ ఆఫ్ డ్యూటీ, రాబ్‌లక్స్... మొదలైనవి ఉన్నాయి.

గుడ్ ప్లానింగ్

2024లో యువతరం ఆసక్తి చూపుతున్న రంగాలలో ట్రావెల్ ఒకటి. ట్రావెల్ ప్రేమికులకు టాన్యాలాంటి ట్రావెల్ వ్లోగర్‌ల సలహాలు ఉపయోగపడుతున్నాయి. అడ్వర్‌టైజింగ్ రంగంలో ఉద్యోగం చేసిన టాన్యా సోలోగా ట్రావెలింగ్ మొదలుపెట్టి తాను వెళ్లిన ప్రదేశాలకు సంబంధించి వ్లోగింగ్ మొదలుపెట్టింది. యూట్యూబ్, ఎయిర్‌టెల్‌లాంటి పెద్ద కంపెనీలతో కలిసి పనిచేసింది. ట్రావెలింగ్‌పై ఆసక్తి ఉన్నవారికి గుడ్ ప్లానింగ్ అనేది ముఖ్యం అంటుంది టాన్యా. 'గుడ్ ప్లానింగ్'కు సంబంధించి టిప్స్ చెబుతుంటుంది.



జెన్ జెడ్‌లోని పదిమందిలో తొమ్మిదిమంది వారు ఇష్టపడే రంగాలకు సంబంధించి సెలబ్రిటీల అభిమానగణంలో ఉన్నారు. తమ అభిమాన సెలబ్రిటీలు, అథ్లెట్లు, క్రియేటర్ నుంచి జెన్ జెడ్ రాబోయే కాలంలో ఆశిస్తున్నది ఏమిటి? అనే ప్రశ్నకు వినిపించే జవాబు... లైఫ్ అడ్వైజెస్, వారి ప్రొఫెషన్‌కు సంబంధించిన కంటెంట్... ఇక మీమ్స్ విషయానికి వస్తే మూడింట ఒక వంతు మంది 'బ్యాడ్ టేస్ట్ మీమ్స్'ను తమ 'టాప్ టర్న్ ఆఫ్'గా ఎంచుకున్నారు.



ప్రణాళిక ఉండాలి

దిల్లీకి చెందిన మోనికా మాలిక్ బిజినెస్ అండ్ ఫైనాన్స్‌కు సంబంధించి కంటెంట్ క్రియేటర్‌గా చిన్న వయసులోనే పెద్ద పేరు తెచ్చుకుంది. పర్సనల్ ఫైనాన్స్ నుంచి స్టాక్‌మార్కెట్ వరకు ఎన్నో విషయాలను సులభంగా అర్థమయ్యేలా చెబుతోంది. 'ఒక రంగంపై ఇష్టం ఉన్నంత మాత్రాన విజయం చేరువ కాదు. భవిష్యత్ ప్రణాళిక తప్పనిసరిగా ఉండాలి. పరిశ్రమకైనా, వ్యక్తికైనా ఇది ముఖ్యం' అంటుంది మాలిక్.